క్లుప్తంగా

తిరుచ్చిపై శ్రీకృష్ణుడి అభయం



తిరుచ్చిపై భక్తులకు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణ స్వామివారు

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా వెలసిన శ్రీకృష్ణ స్వామివారు తిరుచ్చిపై నాలుగు మాడవీధులలో ఊరేగుతూ భక్తులకు అభయమిచ్చారు. స్వామివారి జన్మనక్షత్రమైన రోహిణి సందర్భంగా తెల్లవారుజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. అభిషేకాది కార్యక్రమాలను నిర్వహించి స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం సాయంత్రం రుక్మిణి, సత్యభామ సమేతంగా శ్రీకృష్ణుడు తిరుచ్చిపై ఆశీనులై భక్తులను అనుగ్రహించారు.

పరిశోధనల వైపు అడుగులు పడాలి



బ్రోచర్‌ను విడుదల చేస్తున్న అతిథులు

తిరుపతి సిటీ: సమాజానికి ఉపయోగపడే ఇన్నోవేటర్లుగా విద్యార్థులు ఎదగాలని ఆదిశగా పరిశోధనల వైపు అడుగులు పడాలని ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ బి.అనురాధ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కరకంబాడి రోడ్డులోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ ఇన్నోవేషన్స్ అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కళాశాల ప్రిన్సిపల్ నాదమునిరెడ్డి మాట్లాడుతూ అన్నమాచార్య కళాశాల పరిశోధన అంశాలకు పెద్దపీట వేస్తోందన్నారు. విభాగాధిపతి పుష్పలత, డాక్టర్ పి హరీష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాడి ఆటకట్టు



నేరస్తుడు బాలాజీ

తిరుపతి క్రైమ్: సైబర్ నేరగాడిని సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సీఐడీ డీఎస్పీ పద్మలత శనివారం మీడియా సమావేశంలో వెల్లడించారు. తిరుపతి సీఐడీ కార్యాలయంలో షేక్ ఫయాజ్ ఫిర్యాదు మేరకు తిరుపతి సీఐడీ సైబర్ అనాలసిస్ టీమ్ ఏర్పాటు చేశారని వెల్లడించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నది తిరుపతికి చెందిన మాజీ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ బాలాజీగా గుర్తించామని తెలిపారు. శనివారం బాలాజీని అదుపులోకి తీసుకొని మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఆమె మాట్లాడుతూ తిరుపతి నివాసి అయిన మరిసర్ల బాలాజీ(34) ఆన్‌లైన్‌లో ఓఎల్ఎక్స్ మోసాలకు పాల్పడుతున్నాడని వెల్లడించారు. సుమారుగా 23 ఆన్‌లైన్ ఫిర్యాదులలో నేరస్తుడిగా బాలాజీ ఉన్నట్లు సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా గుర్తించామన్నారు. ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ ఎనాలిస్ట్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రామకిషోర్, ఎస్ఐ ఫరూక్‌ఉద్దీన్ పాల్గొన్నారు.

బంగారు తిరుచ్చిపై శ్రీకృష్ణస్వామి అభయం



చంద్రగిరి: శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వెంకన్న ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీకృష్ణస్వామివారు శనివారం సాయంత్రం బంగారు తిరుచ్చిపై భక్తులకు దర్శనమిచ్చారు. వారపు ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామి వారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. సర్వాలంకర శోభితుడైన శ్రీనివాసుడు, అమ్మవార్లతో కలసి బంగారు తిరుచ్చి వాహనంపై ఆశీనులై నాలుగు మాడవీధులలో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మీ, ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్ మునిచెంగల్రాయులు పాల్గొన్నారు.

దేశంలోనే ఆదర్శ నగరంగా తిరుపతి



తిరుపతి మంగళం: తిరుపతిలోనే పుట్టా.. ఇక్కడే పెరిగా.. ప్రతి సందూ తిరిగా..ఎక్కడ ఏ సమస్య ఉందో క్షుణ్ణంగా తెలిసినవాడిని. నాకు డిప్యూటీ మేయర్‌గా అవకాశం వచ్చిన రెండేళ్లలోనే తిరుపతి రూపురేఖలు మార్చగలిగాను. గత 40 ఏళ్లల్లో ఎవ్వరికీ సాధ్యం కాని 22 మాస్టర్‌ప్లాన్ రోడ్లను నిర్మించి తిరుపతి ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు లేకుండా స్వర్గధామంగా మార్చా. రానున్న ఎన్నికల్లో ఇప్పటి వరకు నేను చేసిన అభివృద్ధిని చూసి ఓట్లు వేసి గెలిపిస్తే దేశంలోనే తిరుపతిని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతా. ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ఐటీ కంపెనీలు తీసుకొస్తా. తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు. తిరుపతి నగర ప్రజలపై జగనన్న పెట్టుకున్న నమ్మకానికి తగినట్టుగా ఎమ్మెల్యే సీటును జగనన్నకు కానుకగా ఇద్దాం.

– భూమన అభినయ్‌రెడ్డి, తిరుపతి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి

అభివృద్ధికి దిక్సూచిలా చంద్రగిరి



తిరుపతి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో చంద్రగిరి నియోజకవర్గం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించేలా అభివృద్ధి చేశారు. దేశంలోనే అభివృద్ధికి దిక్సూచిలా చంద్రగిరిని తీర్చిదిద్దారు. ఎంపీపీగా, తుడా చైర్మన్‌గా ఈ అభివృద్ధి పనుల్లో భాగస్వామి కావడం ఎంతగానో ఆనందంగా ఉంది. నాపై నమ్మకంతో శ్రీకృష్ణదేవరాయలు ఏలిన చంద్రగిరికి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సీఎం జగనన్నకు ఎంతగానో రుణపడి ఉంటా. జగనన్న, చెవిరెడ్డి వేసిన అభివృద్ధి బాటను కొనసాగిస్తా. మరింత బాధ్యతతో పనిచేస్తా. సంక్షేమం, అభివృద్ధితోపాటు సేవా కార్యక్రమాలను చేపట్టడంతోనే సీఎం జగనన్న ఈ గురుతర బాధ్యతను అప్పగించారు. సైనికుడిలాగా పనిచేసి జగనన్నకు కానుకగా గెలుపును అందిస్తాం.

– చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి

తుడా చైర్మన్‌తో మాజీ ఎమ్మెల్సీ భేటీ



మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులురెడ్డిని సత్కరిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని శనివారం మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ యండపల్లి శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తుమ్మలగుంటలోని మోహిత్‌రెడ్డి నివాసంలో కలిసి నియోజకవర్గంలో పార్టీ గెలుపుకోసం చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులురెడ్డి ఇటీవల సీఎం జగన్ మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ సీపీలో చేరిన సంగతి తెలిసిందే. పార్టీలో చేరిన తర్వాత మొదటిసారి కలిసిన శ్రీనివాసులురెడ్డిని మోహిత్‌రెడ్డి ఘనంగా సత్కరించారు.

తలకోనలో మారు పొంగళ్లు

తలకోన(భాకరాపేట): తలకోన మారు పొంగళ్లు ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే సిద్ధపూజ ఘనంగా చేపట్టారు. శనివారం ఉదయం శ్రీసిద్ధేశ్వర స్వామి అమ్మవార్లకు కలశజల అభిషేకము చేసి, ప్రత్యేక అలంకరణ చేసి హారతి ఇచ్చి భక్తులకు సర్వదర్శనం కల్పించారు. అనంతరం ఆలయంలో సిద్ధపూజకు జంగమ దేవర్లు కొత్త కుండలలో సిద్ధ ప్రసాదాన్ని సిద్ధం చేశారు. 11 గంటలకు సిద్ధపూజ కార్యక్రమాన్ని ప్రారంభించి ముందుగా ప్రధాన అర్చకులు శివప్రసన్నశర్మ, సత్యప్రసాద్‌శర్మ శ్రీ సిద్ధేశ్వరి సమేత శ్రీ సిద్ధేశ్వర స్వామి వార్లను సిద్ధపూజకు ఆహ్వానించారు. అనంతరం సిద్ధులతో ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

ఆత్మీయతాభిమానాలు చాటుతూ...

- తిరుపతిలో అభినయ్‌కు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు
- తిరుపతి బిడ్డగా దేశమే గర్వించేలా తిరుపతిని అభివృద్ధి చేస్తా..
- రానున్న ఎన్నికల్లో ఓట్లు వేసి ఆదరించండి
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి



ఎండీయూ ఆపరేటర్ల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: అభిమానం, ఆత్మీయతను తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్, తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డిపై తిరుపతి ప్రజలు చూపుతున్నారు. తిరుపతిలో ప్రజా సంక్షేమమే పరమావధిగా, తిరుపతి అభివృద్ధే లక్ష్యంగా రాత్రింబవళ్లు శ్రమిస్తూ తిరుపతిని దేశంలోనే అగ్రగామి నగరంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్న యువ నాయకుడు అభినయ్‌రెడ్డి. అందుకే నగరంలోని వివిధ కుల సంఘాల నాయకులు, అసోసియేషన్లు, ఐటీ రంగ ఉద్యోగులు, టీటీడీ, ప్రభుత్వ, మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు, కర్షకులతోపాటు మహిళలు సైతం స్వచ్ఛందంగా ఆత్మీయ సమావేశాలను ఏర్పాటు చేసి అభినయ్‌పై ఉన్న అభిమానాన్ని చాటుతున్నారు. తిరుపతి అభివృద్ధి ప్రధాతగా ఇప్పటికే తిరుపతి నగర ప్రజల మనసులో భూమన అభినయ్‌రెడ్డి సుస్థిరస్థానం సంపాదించుకున్నారు. నగరంలోని ఎండీయూ ఆపరేటర్లు(రేషన్ సేవలు) శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తిరుపతి అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పడుతున్న తపన, కృషితో అభినయ్‌రెడ్డికి తమతో పాటు ప్రజలంతా నీరాజనం పలుకుతున్నారని ఎండీయూ ఆపరేటర్లు తెలిపారు. ఎందుకంటే తాము ఆయా కాలనీలలో ప్రజలకు రేషన్ బియ్యం ఇచ్చేటప్పుడు మహిళలంతా తిరుపతిలో అభినయ్‌రెడ్డి చేసిన అభివృద్ధి గురించే మాట్లాడుకుంటున్నారని స్పష్టం చేశారు. అతి చిన్న వయసులోనే పెద్ద ఆలోచనలతో ఇప్పుడే తిరుపతిని ఇంతగా అభివృద్ధి చేశారంటే ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తారన్న నమ్మకం మాకుందని, రానున్న ఎన్నికల్లో అభినయ్‌కి ఓట్లు వేసి గెలిపించుకోవడానికి తామంతా సిద్ధమన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్, తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతిలో పుట్టి పెరిగిన బిడ్డగా తిరుపతివాసులకు మంచి చేయాలన్న ఆలోచన, అభివృద్ధి చేయాలన్న తపనతో రాత్రింబవళ్లు శ్రమించి నగరాన్ని అభివృద్ధి చేశానన్నారు. శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులంతా తిరుపతి వైపు చూసేలా అభివృద్ధి చేశామన్నారు. తిరుపతిని అనేక విధాలుగా అభివృద్ధి చేశాకే ప్రజల్లోకి ధైర్యంగా వచ్చి ఓట్లు అడుగుతున్నానన్నారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, తిరుపతిలో తాను చేసిన అభివృద్ధిని చూసి తనకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

తెలుగు ప్రజల ఆత్మగౌరవం పొట్టి శ్రీరాములు



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

తిరుపతి కల్చరల్: తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని టీటీడీ చీఫ్ మ్యూజియం అధికారి కృష్ణారెడ్డి కొనియాడారు. అన్నమాచార్య కళామందిరంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ మ్యూజియం అధికారి కృష్ణారెడ్డి విచ్చేశారు. సీపీఆర్‌వో డాక్టర్ టి.రవి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు టీటీడీ పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి అతిథులు పుష్పాంజలి ఘటించారు. టీటీడీ సంక్షేమ విభాగం డెప్యూటీ ఈవో స్నేహలత, టీటీడీ ఉద్యోగులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

తిరుపతి గాంధీ రోడ్: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని తిరుపతి రుయా హాస్పిటల్ ముందు ఉన్న ఆయన విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఉన్న ఆంధ్రావనికి ప్రత్యేక రాష్ట్రం కావాలని డిమాండ్ చేస్తూ 48 రోజుల పాటు ఆమరణ దీక్ష చేశారని గుర్తు చేశారు. ఆయన్ను ప్రతి తెలుగు వారు స్మరించుకోవాలని పేర్కొన్నారు. కేఎస్ రాజా, పొన్నాల జేజిరెడ్డి, రెడ్డి కుమార్ కొండే చెంగారెడ్డి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, శాంబోల హరినాథ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఘనంగా కెశ్విన్ మోటార్స్ వార్షికోత్సవం



కేక్ కట్ చేస్తున్న కెశ్విన్ మోటార్స్ గ్రూప్ ప్రతినిధులు, ఉద్యోగులు

తిరుపతి కల్చరల్: ప్రముఖ ఆటో మొబైల్స్ సంస్థ కెశ్విన్ గ్రూప్ 2వ వార్షికోత్సవం వేడుకలు తిరుపతి రూరల్, తనపల్లి క్రాస్ వద్దనున్న పీఎల్ఆర్ గ్రాండ్ కల్యాణ మండపంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ సంస్థ ఎండీ ఉదయ్ కుమార్‌రెడ్డి, సీఈవో వెంకట్, జీఎం విమల్ హాజరై సిబ్బంది సమక్షంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఉద్యోగులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి ఇందులో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. తమ షోరూంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రోత్సాహక సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు. సంస్థ అధినేత ఆర్.ఉదయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

అమల్లోకి ఎన్నికల కోడ్



తుడా సర్కిల్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి ముసుగు వేస్తున్న సిబ్బంది



గోల్డ్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం కోదలి వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి ముసుగు

తిరుపతి తుడా: ఎన్నికల నగారా మోగింది. శనివారం సీఈసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్నికల అధికారి అదితి సింగ్ అధికారులతో సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించి కోడ్ నిబంధనలను వివరించారు. ఎన్నికల విధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తిరుపతి నగరంలోని రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేశారు. నగర వ్యాప్తంగా ఉన్న రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను యుద్ధప్రాతిపదికన తొలగించారు. ఇందుకోసం తిరుపతి టౌన్ ప్లానింగ్ అధికారులు ఎన్నికల కోడ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం: రాష్ట్రంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించడంతోపాటు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేదలకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్న ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. తిరుపతి పద్మావతిపురంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధ పడుతూ వివిధ రకాల ఆపరేషన్లు, మెరుగైన వైద్య సేవల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి పేదలకు రూ.13.14 లక్షల చెక్కులను భూమన కరుణాకరరెడ్డి అందజేశారు. అందులో వాణికి రూ.2 లక్షలు, రియాజుల్లాకు రూ.3 లక్షలు, శ్రీనివాసరావుకు రూ.70 వేలు, మల్లీశ్వరయ్యకు రూ.2 లక్షలు, మురళికి రూ.10 వేలు, సుమతికి రూ.34 వేలు, రామలక్ష్మికి రూ.1.50 లక్షలు, ఆర్.శిరీషకు రూ.50వేలు, ఎస్.శ్రీధర్‌కు రూ.లక్ష, చెరుకూరి కృష్ణయ్యకు రూ.2 లక్షల చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అందజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



చెక్కును అందజేస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

చంద్రగిరి: కోట గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు, యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి శనివారం పంపిణీ చేశారు. గ్రామంలో కృష్ణమూర్తి అనే కార్యకర్త అనారోగ్యంతో ఆసుపత్రి పాలవ్వడంతో అధికంగా వైద్య ఖర్చులు అయ్యాయి. దీంతో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా రూ.2 లక్షలను సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మంజూరు చేయించారు. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో కృష్ణమూర్తికి శనివారం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, మస్తాన్, మాజీ ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి, పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ నగరి చంద్ర, గుంటూరు రాజేశ్వరి, మట్టా మధుసూదన్ రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు. కోట గ్రామంలోని వినాయక స్వామి ఆలయానికి మైక్‌సెట్‌ను చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పంపిణీ చేశారు.

కార్మిక సంక్షేమ చట్టాలపై అవగాహన



అఖిల్‌ను సత్కరిస్తున్న డీసీఎల్ బాలునాయక్

తిరుపతి రూరల్: భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డు, కార్మిక చట్టాలపై శనివారం తిరుపతిలో అవగాహన సదస్సు నిర్వహించారు. తిరుపతిలోని రాస్ భవనంలో శనివారం ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని కార్మిక శాఖాధికారులు, సిబ్బందికి విశ్రాంత ఉప కార్మిక కమిషనర్ అఖిల్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. చట్టాలను అమలు చేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అర్హులను సంక్షేమ పథకాలకు ఎంపిక చేయడం, లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే పథకాల అములు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విశ్రాంత ఉప కార్మిక కమిషనర్ అఖిల్‌ను తిరుపతి జిల్లా ఉప కార్మిక కమిషనర్ బాలునాయక్, సిబ్బంది ఘనంగా సత్కరించారు.

హైడ్రోజన్ ప్రొడక్షన్‌పై జాతీయ సదస్సు



అతిథులను సత్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపల్

తిరుపతి సిటీ: కరకంబాడి రోడ్డులోని ఎస్వీసీఈ కళాశాల సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగం ఆధ్వర్యంలో ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇన్ హైడ్రోజన్ ప్రొడక్షన్ అండ్ స్టోరేజ్ అనే అంశంపై రెండు రోజుల పాటు జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా తిరుపతి ఐసర్ ప్రొఫెసర్ సుదీప్త దత్త విచ్చేసి, ప్రసంగించారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కాలుష్య రహిత సమాజానికి దోహదపడతాయన్నారు. వికసిత భారత్–2047లో భాగంగా హైడ్రోజన్ ఉత్పత్తి దిశగా దేశం పురోభివృద్ధి చెందుతోందని తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణలోనూ ఇది కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అనంతరం అతిథులను కళాశాల యాజమాన్యం జ్ఞాపికలతో సత్కరించింది.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకరరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ తారకేశ్వరరెడ్డి, విభాగాధిపతి మనోహర్‌రెడ్డి, బాబురెడ్డి, శ్రీనివాసులురెడ్డి, అమరనాథ్‌రెడ్డి, అనీల్‌కుమార్, పి.ముత్తు కుమార్ పాల్గొన్నారు.

ఆటుపోట్లు ఎదుర్కొన్న వారే సమాజంలో నిలుస్తారు



న్యాయవాది కేఎస్ శ్రీధర్ చిత్రపటం ఆవిష్కరణలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి తదితరులు

తిరుపతి లీగల్: జీవితంలో ఆటుపోట్లను ఎదుర్కొని, నిలిచిన వారే సమాజంలో నిలుస్తారని ఎమ్మెల్యే, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. సీనియర్ న్యాయవాది దివంగత కేఎస్ శ్రీధర్ చిత్రపటం ఆవిష్కరణ కార్యక్రమం కరకంబాడి రోడ్డులోని అట్లాంటిస్ వరల్డ్ స్కూల్లో శనివారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి మాట్లాడుతూ దివంగత శ్రీధర్ విలువలు కలిగిన వ్యక్తి అని, చుట్టూ ఉన్న వ్యక్తులకు సహాయం చేసే మనసున్నవాడని కొనియాడారు. ముఖ్యఅతిథిగా హాజరైన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యాంసుందర్ మాట్లాడుతూ దివంగత సీనియర్ న్యాయవాది శ్రీధర్ టీటీడీ న్యాయ సలహాదారుగా కోర్టుల్లో వాదించడం విన్నానన్నారు. టీటీడీ లా ఆఫీసర్ వీర్రాజు మాట్లాడుతూ దివంగత న్యాయవాది శ్రీధర్ జీవితం న్యాయ విద్యార్థులకు ఓ పాఠ్యాంశమని అన్నారు. టీటీడీ ప్రవచనకర్త విభీషణశర్మ, అంబేద్కర్ న్యాయ కళాశాల కరస్పాండెంట్ తిప్పారెడ్డి, న్యాయవాది, విద్యాసంస్థల అధినేత కేఎస్ వాసు తదితరులు ఈ సమావేశంలో ప్రసంగించారు. కార్యక్రమంలో తిరుపతి పదో అదనపు జిల్లా జడ్జి రామచంద్రుడు, టీటీడీ లా ఆఫీసర్ యుగంధర్రెడ్డి పలువురు న్యాయవాదులు, దివంగత న్యాయవాది శ్రీధర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 283 కేసులు పరిష్కారం

తిరుపతి లీగల్: తిరుపతి కోర్టు ఆవరణలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 283 కేసులు పరిష్కారమైనట్టు తిరుపతి మూడో అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ గురునాథ్ తెలిపారు. కేసుల పరిష్కారం కోసం లోక్ అదాలత్‌లో 8 బెంచ్‌లను ఏర్పాటు చేసినట్టు న్యాయమూర్తి తెలిపారు. స్థానిక న్యాయమూర్తులు టి. రామచంద్రుడు, సునీత రాణి వాణిశ్రీ, పల్లపోలు కోటేశ్వరరావు, గ్రంధి శ్రీనివాస్, సరిత, సంధ్యారాణి పాల్గొన్నారు. తిరుపతి అర్బన్ డీఎస్పీతోపాటు, న్యాయవాదులు అర్బన్ రూరల్ స్టేషన్ల పరిధిలోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు

జగనన్న ఇళ్లకు నిరంతర విద్యుత్



సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

చంద్రగిరి: తొండవాడ పంచాయతీ పరిధి జగనన్న కాలనీలో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్‌ను తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రారంభించారు. శనివారం ఈ కార్యక్రమం వేడుకగా సాగింది. కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం జగనన్న నిరుపేదల సొంతింటి కల సాకారం చేయడంతోపాటు జగనన్న కాలనీల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చొరవ తీసుకున్నారని తెలిపారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో తొండవాడ జగనన్న కాలనీలో రూ.2.08 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. ప్రజల కోసం నిరంతరం పరితపించే ప్రభుత్వాన్ని, సీఎం జగన్ మోహన్‌రెడ్డిని తిరిగి ఎన్నుకుని సంక్షేమాన్ని, అభివృద్ధిని కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, సర్పంచ్ మల్లం దీపికా రెడ్డి, పార్టీ చంద్రగిరి డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మూలం బాబు, ఎలక్ట్రికల్ ఎఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పకడ్బందీగా పదో తరగతి పరీక్షలు



మాట్లాడుతున్న ఎంఈఓ బాబ్జీ

పాకాల: ఈ నెల 18వ తేదీ నుంచి నిర్వహించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలని ఎంఈఓ బాబ్జీ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో పరీక్షలకు సంబంధించిన చీఫ్ ఆఫీసర్స్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్, ఇన్విజిలేటర్స్‌కు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో మొత్తం 3 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 482 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. చీఫ్ ఆఫీసర్లు వేణు, రాజేంద్ర, వెంకటసిద్ధులు, రఘు, శ్రీనివాసులు, చౌదరి పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లో 29 కేసులు పరిష్కారం



కేసులు పరిష్కరిస్తున్న న్యాయమూర్తి జె.కీర్తన

పాకాల: కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో 29 కేసులు పరిష్కారమయ్యాయని న్యాయమూర్తి జె.కీర్తన తెలిపారు. శనివారం లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని న్యాయమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ సివిల్, క్రిమినల్ మొత్తం 29 కేసులు పరిష్కారం అయ్యాయని తెలిపారు. కేసుల పరిష్కారం ద్వారా కక్షిదారులకు రూ.72,87,584 అందినట్లు పేర్కొన్నారు. బార్ కౌన్సిల్ మెంబర్ గౌరీశంకర్‌రాజు, న్యాయవాదులు గురుస్వామినాయుడు, చంద్రమోహన్, రెడ్డెప్పనాయుడు, సిబ్బంది మీన, మధు పాల్గొన్నారు.

పరిశోధనల వైపు అడుగులు పడాలి



బ్రోచర్‌ను విడుదల చేస్తున్న అతిథులు

తిరుపతి సిటీ: సమాజానికి ఉపయోగపడే ఇన్నోవేటర్లుగా విద్యార్థులు ఎదగాలని ఆదిశగా పరిశోధనల వైపు అడుగులు పడాలని ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ బి.అనురాధ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కరకంబాడి రోడ్డులోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ ఇన్నోవేషన్స్ అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కళాశాల ప్రిన్సిపల్ నాదమునిరెడ్డి మాట్లాడుతూ అన్నమాచార్య కళాశాల పరిశోధన అంశాలకు పెద్దపీట వేస్తోందన్నారు. విభాగాధిపతి పుష్పలత, డాక్టర్ పి హరీష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాడి ఆటకట్టు



నేరస్తుడు బాలాజీ

తిరుపతి క్రైమ్: సైబర్ నేరగాడిని సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సీఐడీ డీఎస్పీ పద్మలత శనివారం మీడియా సమావేశంలో వెల్లడించారు. తిరుపతి సీఐడీ కార్యాలయంలో షేక్ ఫయాజ్ ఫిర్యాదు మేరకు తిరుపతి సీఐడీ సైబర్ అనాలసిస్ టీమ్ ఏర్పాటు చేశారని వెల్లడించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నది తిరుపతికి చెందిన మాజీ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ బాలాజీగా గుర్తించామని తెలిపారు. శనివారం బాలాజీని అదుపులోకి తీసుకొని మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఆమె మాట్లాడుతూ తిరుపతి నివాసి అయిన మరిసర్ల బాలాజీ(34) ఆన్‌లైన్‌లో ఓఎల్‌ఎక్స్ మోసాలకు పాల్పడుతున్నాడని వెల్లడించారు. సుమారుగా 23 ఆన్‌లైన్ ఫిర్యాదులలో నేరస్తుడిగా బాలాజీ ఉన్నట్లు సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా గుర్తించామన్నారు. ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ ఎనాలిస్ట్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రామకిషోర్, ఎస్ఐ ఫరూక్‌ఉద్దీన్ పాల్గొన్నారు.

హైడ్రోజన్ ప్రొడక్షన్‌పై జాతీయ సదస్సు

తిరుపతి సిటీ: కరకంబాడి రోడ్డులోని ఎస్వీసీఈ కళాశాల సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగం ఆధ్వర్యంలో ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇన్ హైడ్రోజన్ ప్రొడక్షన్ అండ్ స్టోరేజ్ అనే అంశంపై రెండు రోజులపాటు జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా తిరుపతి ఐసర్ ప్రొఫెసర్ సుదీప్త దత్త విచ్చేసి, ప్రసంగించారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కాలుష్య రహిత సమాజానికి దోహదపడతాయన్నారు. వికసిత భారత్–2047లో భాగంగా హైడ్రోజన్ ఉత్పత్తి దిశగా దేశం పురోభివృద్ధి చెందుతోందని తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణలోనూ ఇది కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అనంతరం అతిథులను కళాశాల యాజమాన్యం జ్ఞాపికలతో సత్కరించింది.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.సుధాకరరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ తారకేశ్వరరెడ్డి, విభాగాధిపతి మనోహర్‌రెడ్డి, బాబురెడ్డి, శ్రీనివాసులురెడ్డి, అమరనాథ్‌రెడ్డి, అనీల్‌కుమార్, పి.ముత్తుకుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధికి దిక్సూచిలా చంద్రగిరి



తిరుపతి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో చంద్రగిరి నియోజకవర్గం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించేలా అభివృద్ధి చేశారు. దేశంలోనే అభివృద్ధికి దిక్సూచిలా చంద్రగిరిని తీర్చిదిద్దారు. ఎంపీపీగా, తుడా చైర్మన్‌గా ఈ అభివృద్ధి పనుల్లో భాగస్వామి కావడం ఎంతగానో ఆనందంగా ఉంది. నాపై నమ్మకంతో శ్రీకృష్ణదేవరాయలు ఏలిన చంద్రగిరికి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సీఎం జగనన్నకు ఎంతగానో రుణపడి ఉంటా. జగనన్న, చెవిరెడ్డి వేసిన అభివృద్ధి బాటను కొనసాగిస్తా. మరింత బాధ్యతతో పనిచేస్తా. సంక్షేమం, అభివృద్ధితోపాటు సేవా కార్యక్రమాలను చేపట్టడంతోనే సీఎం జగనన్న ఈ గురుతర బాధ్యతను అప్పగించారు. సైనికుడిలాగా పనిచేసి జగనన్నకు కానుకగా గెలుపును అందిస్తాం.

– చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, వైఎస్‌ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి

దేశంలోనే ఆదర్శ నగరంగా తిరుపతి



తిరుపతి మంగళం: తిరుపతిలోనే పుట్టా.. ఇక్కడే పెరిగా.. ప్రతి సందూ తిరిగా.. క్కడ ఏ సమస్య ఉందో క్షుణ్ణంగా తెలిసినవాడిని. నాకు డిప్యూటీ మేయర్‌గా అవకాశం వచ్చిన రెండేళ్లలోనే తిరుపతి రూపురేఖలు మార్చగలిగాను. గత 40 ఏళ్లల్లో ఎవ్వరికీ సాధ్యం కాని 22 మాస్టర్‌ప్లాన్ రోడ్లను నిర్మించి తిరుపతి ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు లేకుండా స్వర్గధామంగా మార్చా. ఇప్పటి వరకు నేను చేసిన అభివృద్ధిని చూసి ఓట్లు వేసి గెలిపిస్తే దేశంలోనే తిరుపతిని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతా. ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ఐటీ కంపెనీలు తీసుకొస్తా. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు. తిరుపతి నగర ప్రజలపై జగనన్న పెట్టుకున్న నమ్మకానికి తగినట్టుగా అందరూ నాకు ఓట్లు వేసి గెలిపించి ఎమ్మెల్యే సీటును జగనన్నకు కానుకగా ఇద్దాం.

– భూమన అభినయ్‌రెడ్డి, తిరుపతి వైఎస్‌ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి

తలకోనలో మారు పొంగళ్లు



ప్రత్యేక అలంకరణలో శ్రీసిద్ధేశ్వర స్వామి, అమ్మవారు

తలకోన(భాకరాపేట): తలకోన మారు పొంగళ్లు ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే సిద్ధపూజ ఘనంగా చేపట్టారు. శనివారం ఉదయం శ్రీసిద్ధేశ్వర స్వామి అమ్మవార్లకు కలశజల అభిషేకము చేసి, ప్రత్యేక అలంకరణ చేసి హారతి ఇచ్చి భక్తులకు సర్వదర్శనం కల్పించారు. అనంతరం ఆలయంలో సిద్ధపూజకు జంగమ దేవర్లు కొత్త కుండలలో సిద్ధ ప్రసాదాన్ని సిద్ధం చేశారు. 11 గంటలకు సిద్ధపూజ కార్యక్రమాన్ని ప్రారంభించి ముందుగా ప్రదాన అర్చకులు శివప్రసన్నశర్మ, సత్యప్రసాద్‌శర్మ శ్రీ సిద్ధేశ్వరి సమేత శ్రీ సిద్ధేశ్వర స్వామి వార్లను సిద్ధపూజకు ఆహ్వానించారు. అనంతరం సిద్ధులతో ప్రసాదాన్ని పంపిణీ చేశారు. సంతానం కోసం మారుపొంగళ్లు ఉత్సవాల్లో చాలా మంది మహిళలు వరపడ్డారు. వీరందరికి సిద్ధులతో ప్రసాదం పంపిణీ చేశారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ భూమిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీపీ ఊటూకూరి రెడ్డెమ్మ, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, పలువురు గ్రామ పెద్దలు, జంగమ దేవర్లు పాల్గొన్నారు.



సిద్ధపూజకు ఆహ్వానిస్తున్న జంగమ దేవర్లు, గొల్లలు

జగనన్న ఇళ్లకు నిరంతర విద్యుత్

- 6,500 జగనన్న ఇళ్లకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా
- ప్రారంభోత్సవంలో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

చంద్రగిరి: తొండవాడ పంచాయతీ పరిధి జగనన్న కాలనీలో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్‌ను తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రారంభించారు. శనివారం ఈ కార్యక్రమం వేడుకగా సాగింది. కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం జగనన్న నిరుపేదల సొంతింటి కల సాకారం చేయడంతోపాటు జగనన్న కాలనీల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చొరవ తీసుకున్నారని తెలిపారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో తొండవాడ జగనన్న కాలనీలో రూ.2.08 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. ప్రజల కోసం నిరంతరం పరితపించే ప్రభుత్వాన్ని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ఎన్నుకుని సంక్షేమాన్ని, అభివృద్ధిని కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, సర్పంచ్ మల్లం దీపికా రెడ్డి, పార్టీ చంద్రగిరి డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మూలం బాబు, ఎలక్ట్రికల్ ఎఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తుడా చైర్మన్‌తో మాజీ ఎమ్మెల్సీ భేటీ



మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులురెడ్డిని సత్కరిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: తుడా చైర్మన్, వైఎస్‌ఆర్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని శనివారం మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ యండపల్లి శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తుమ్మలగుంటలోని మోహిత్‌రెడ్డి నివాసంలో కలిసి నియోజకవర్గంలో పార్టీ గెలుపుకోసం చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులురెడ్డి ఇటీవల సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్‌ఆర్ సీపీలో చేరిన సంగతి తెలిసిందే. పార్టీలో చేరిన తర్వాత మొదటిసారి కలిసిన శ్రీనివాసులురెడ్డిని మోహిత్‌రెడ్డి ఘనంగా సత్కరించారు.

సీఎం జగనన్నతోనే.. సొంతింటి కల సాకారం



చంద్రగిరిలో లబ్ధిదారులతో చెవిరెడ్డి మంజుల, ఇతర ప్రజాప్రతినిధులు



లబ్ధిదారులకు ఇంటిపట్టాలు అందజేస్తున్న చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి

చంద్రగిరి: పేదవాడి సొంతింటి కల సాకారం దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి చేశారని చెవిరెడ్డి మంజుల పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కందులవారిపల్లి, ఏ.రంగంపేట, రామిరెడ్డిపల్లి, నరసింగాపురం మిట్టపాళెం, చంద్రగిరి సచివాలయాల పరిధిలోని లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను ఆమె పంపిణీ చేశారు. రిజిస్ట్రేషన్ పత్రాలు అందుకున్న మహిళలు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి రుణపడి ఉంటామంటూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమానికి సంకల్పించే ప్రభుత్వాన్ని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. సంక్షేమ ప్రభుత్వం కొనసాగాలంటే చంద్రగిరిలో ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించుకుని మరోసారి జగనన్నను సీఎంగా చేసుకోవలని ఆమె కోరారు. మోహిత్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించి సీఎం జగనన్నకు కానుకగా ఇవ్వాలని కోరారు. రిజిస్ట్రేషన్ పత్రం అందుకున్న మహిళలు మాట్లాడుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఎంపీపీ హేమంద్రకుమార్ రెడ్డి, జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్‌రెడ్డి, కో ఆప్షన్ ఔరంజేబు, పార్టీ మండల కన్వీనర్ మస్తాన్, డివిజన్ అధ్యక్షులు భోస్ చంద్రారెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పసల నాగరాజు, సర్పంచులు ముదికుప్పం రూపరామ్మూర్తి, ప్రవీణ్, ఎర్రయ్య, రేవతి, ఎంపీటీసీలు అశ్విని ప్రవీణ్ కుమార్, బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, మాధవరెడ్డి, సుజాత, సుజ్రత్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతో సొంతింటి కల సాకారం

రామచంద్రాపురం: జగనన్నతో నిరుపేదల సొంతింటి కల సాకారమైనదని ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి, తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేషరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని 10 పంచాయతీల్లో జడ్పీటీసీ ఢిల్లీ భానుకుమార్‌రెడ్డి, వైఎస్ ఆర్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డిలతో కలసి 360 మంది లబ్ధిదారులకు ఇంటిపట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉషారాణి, ఎంపీడీఓ ప్రత్యూష, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ మంజుల, వైఎస్‌ఆర్ సీపీ నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, సిద్ధారెడ్డి, యశ్వంత్, భాస్కర్, వీఆర్వో బాబుఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

చంద్రగిరి: కోట గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు, యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి శనివారం పంపిణీ చేశారు. గ్రామంలో కృష్ణమూర్తి అనే కార్యకర్త అనారోగ్యంతో ఆసుపత్రి పాలవ్వడంతో అధికంగా వైద్య ఖర్చులు అయ్యాయి. దీంతో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా రూ.2 లక్షలను సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మంజూరు చేయించారు. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో కృష్ణమూర్తికి శనివారం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, మస్తాన్, మాజీ ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి, పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ నగరి చంద్ర, గుంటూరు రాజేశ్వరి, మట్టా మధుసూదన్ రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు. కోట గ్రామంలోని వినాయక స్వామి ఆలయానికి మైక్‌సెట్‌ను చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పంపిణీ చేశారు.

బంగారు తిరుచ్చిపై శ్రీకృష్ణస్వామి అభయం



బంగారు తిరుచ్చిపై శ్రీకృష్ణస్వామి, అమ్మవార్లు

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వెంకన్న ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీకృష్ణస్వామివారు శనివారం సాయంత్రం బంగారు తిరుచ్చిపై భక్తులకు దర్శనమిచ్చారు. వారపు ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. సర్వాలంకర శోభితుడైన శ్రీకృష్ణస్వామి, అమ్మవార్లతో కలసి బంగారు తిరుచ్చిపై ఆశీనులై నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మీ, ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్ మునిచెంగల్రాయులు, ఆలయ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, అర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ పాల్గొన్నారు.

రాజకీయ పోస్టర్లు, హోర్డింగులు తొలగించండి



తహసీల్దార్ మారుతి

చంద్రగిరి: సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల్లో ఏర్పాటు చేసిన వాల్ రైటింగులు, పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగులు, బ్యానర్లు, పార్టీల జెండాలను అన్ని రాజకీయ పార్టీ నాయకులు తొలగించాలని తహసీల్దార్ మారుతి కోరారు. ఈ మేరకు శనివారం సాయంత్రం ఆయన తన కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం రాజకీయ పార్టీలకు సంబంధించిన అన్ని రకాల ప్రచారాల పోస్టర్లు, హోర్డింగులు, జెండాలను తొలగించాలని సూచించారు. పార్టీ నాయకులు సహకరించకపోతే ప్రభుత్వ అధికారులు వాటిని తొలగిస్తారని, వాటికి అయ్యే ఖర్చు ఆయా పార్టీల అభ్యర్థుల నుంచి వసూలు చేస్తామన్నారు.

తిరుచ్చిపై శ్రీకృష్ణుడి అభయం



తిరుచ్చిపై భక్తులకు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణ స్వామివారు

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా వెలసిన శ్రీకృష్ణ స్వామివారు తిరుచ్చిపై నాలుగు మాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు అభయమిచ్చారు. స్వామివారి జన్మనక్షత్రమైన రోహిణి సందర్భంగా తెల్లవారుజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. అభిషేకాది కార్యక్రమాలను నిర్వహించి స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం సాయంత్రం రుక్మిణి, సత్యభామ సమేతంగా శ్రీకృష్ణుడు తిరుచ్చిపై ఆశీనులై భక్తులను అనుగ్రహించారు.

యువత భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధి



ఎన్ఎస్ఎస్ శిబిరంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి ప్రసాదరావు

తిరుపతి రూరల్: యువత భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రసాదరావు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకంలో భాగంగా తిరుపతి రూరల్ మండలం బ్రాహ్మణపట్టులో శనివారం ప్రత్యేక శిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థులు సేవా గుణం, సమాజంపై సానుకూల దృక్పథం, అవగాహన పెరుగుతుందన్నారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి వారం రోజులపాటు గ్రామంలో నిర్వహించే కార్యక్రమాల గురించి గ్రామస్తులకు, రైతులకు తెలియజేస్తామన్నారు. తిరుపతి రూరల్ ఎంపీపీ వేముల యశోద, సర్పంచ్ సుబ్రహ్మణ్యంరెడ్డి, వ్యవసాయ వర్సిటీ పాలకమండలి సభ్యులు డాక్టర్ సత్య గోపాల్, సాయిల్ టెస్టింగ్ లాబొరేటరీ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రసాద్ తదితరు పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమ చట్టాలపై అవగాహన



విశ్రాంత ఉప కార్మిక కమిషనర్ అఖిల్‌ను సత్కరిస్తున్న డీసీఎల్ బాలునాయక్, సిబ్బంది

తిరుపతి రూరల్: భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డు, కార్మిక చట్టాలపై శనివారం తిరుపతిలో అవగాహన సదస్సు నిర్వహించారు. తిరుపతిలోని రాస్ భవనంలో శనివారం ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని కార్మిక శాఖాధికారులు, సిబ్బందికి విశ్రాంత ఉప కార్మిక కమిషనర్ అఖిల్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. చట్టాలను అమలు చేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అర్హులను సంక్షేమ పథకాలకు ఎంపిక చేయడం, లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే పథకాల అములు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విశ్రాంత ఉప కార్మిక కమిషనర్ అఖిల్‌ను తిరుపతి జిల్లా ఉప కార్మిక కమిషనర్ బాలునాయక్, సిబ్బంది ఘనంగా సత్కరించారు.

రైతుల ఆర్థికాభివృద్ధే ధ్యేయం



ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలిస్తున్న డీపీఎం షణ్ముగం, సీనియర్ అధికారి రాము

రామచంద్రాపురం: సన్న, చిన్నకారు రైతుల ఆర్థిక అభివృద్ధే ధ్యేయంగా ప్రకృతి వ్యవసాయ శాఖ పనిచేస్తోందని ఆ శాఖ తిరుపతి జిల్లా డీపీఎం షణ్ముగం అన్నారు. శనివారం మండలంలోని ఒడ్డుకాలువ, కుప్పంబాదూరు, టీవీ సపార్లు గ్రామాలలో రైతులు సాగు చేసిన ఏ గ్రేడ్, సూర్య మండలం వంటి మోడళ్లను ప్రకృతి వ్యవసాయ శాఖ గుంటూరు కార్యాలయ సీనియర్ అధికారి రాముతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం పట్టాభిరెడ్డి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది విమల, రంగయ్య, సుజాత, మేఘన, లాలమ్మ, ధనుంజయ, రామయ్య, సుబ్రమణ్యంరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కోడ్ వచ్చేసింది

- పోస్టర్లు, బ్యానర్లు, వాల్‌పోస్టర్ల తొలగింపు



గాంధీపురం పంచాయతీలో వాల్‌పోస్టర్లను తొలగిస్తున్న ఎంపీడీఓ రమేష్‌బాబు, సిబ్బంది

తిరుపతి రూరల్: రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల నగారా మోగింది. శనివారం మధ్యాహ్నం నుంచి ఎన్నికల కోడ్ కూడా అమలులోకి వచ్చింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి(ఎంఎస్ఎస్)ని అమలు చేసేందుకు అధికార యంత్రాంగం రంగంలోకి దిగింది. చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా రాజకీయ పార్టీల అనుమతులు లేని ప్రచార వస్తువులు, కరపత్రాలు, పోస్టర్లు, బ్యానర్లను ఆయా మండలాల ఎంపీడీఓల ఆధ్వర్యంలో ఎంఎస్ఎస్ టీంలు యుద్ధప్రతిపాదికన తొలగిస్తున్నాయి. శనివారం సాయంత్రం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంఎస్ఎస్ టీం కన్వీనర్, తిరుపతి రూరల్ ఎంపీడీఓ రమేష్‌బాబు విలేకరులతో మాట్లాడారు. 24 గంటల్లోపు ప్రభుత్వ కార్యాలయాల లోపల రాజకీయపార్టీల నాయకులు, వారి ప్రచార సామగ్రి పూర్తిగా తొలగించాలని, 48 గంటల్లోపల బహిరంగ ప్రదేశాల్లో ఉన్న వాటిని, 72 గంటల లోపల ప్రైవేటు స్థలాల్లో ఉన్నా కూడా తొలగించాలన్నారు. ఈ మేరకు ఇప్పటికే తిరుపతి రూరల్ మండలంలో వాల్‌పోస్టర్లు, కరపత్రాలు, బ్యానర్లను తొలగిస్తున్నట్లు చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎన్నికల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ముమ్మరంగా తొలగింపు

ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ప్రతి పంచాయతీలో కార్యదర్శి ఆధ్వర్యంలో సిబ్బంది రాజకీయ పార్టీల ప్రచార సామగ్రిని తొలగిస్తున్నారు. తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయతీలో ఎంఎస్ఎస్ కన్వీనర్, ఎంపీడీఓ రమేష్‌బాబు స్వయంగా కోడ్ అమలు పనులను పర్యవేక్షించారు. వివిధ రాజకీయ పార్టీల దిమ్మెలకు సైతం నల్ల రంగు వేయాలని సిబ్బందిని ఆదేశించారు.

జగనన్న మాటపై నిలబడే నాయకుడు



పట్టాలు అందజేస్తూ...



నివాళులర్పిస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

పాకాల: మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇస్తే తప్పక నెరవేరుస్తారని, మాట తప్పడని అలాంటి నాయకుడు మన రాష్ట్రానికి అవసరమని చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని గాదంకి, పాకాల, చెన్నుగారిపల్లి, దామలచెరువు, పంటపల్లి, సామిరెడ్డిపల్లి, ఉప్పరపల్లి, ఇరంగారిపల్లి, పంచాయతీల్లో లబ్ధిదారులకు 1005 ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి వైఎస్‌ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మోహిత్‌రెడ్డి పోటీ చేస్తున్నారని, తండ్రి బాటలో ప్రజాసేవ చేసే అవకాశాన్ని కల్పించాలని పేర్కొన్నారు. ఎంపీపీ లోకనాథం, కన్వీనర్ నంగా నరేష్ రెడ్డి, పొలిటికల్ ఇన్‌చార్జ్ పులికేశవమూర్తిరెడ్డి, రఘుపతి, డివిజన్ అధ్యక్షుడు కపిలేశ్వర్‌రెడ్డి, సునిత, కళావతి, రహీం, ప్రకాష్‌రెడ్డి, పవన్‌కుమార్, చంటి, జగన్నాథరెడ్డి, ఎంపీటీసీ శ్యామల, హసీన, నంద, ఈశ్వర్‌రెడ్డి, కృష్ణయ్య, వినాయక, ఇమ్రాన్, హరీష్, సెంథిల్ పాల్గొన్నారు.

డాక్టర్ విజయకు ఘన నివాళి

చంద్రగిరి: కొత్తపేటకు చెందిన డాక్టర్ సిద్ధయ్య సతీమణి డాక్టర్ విజయ(73) శనివారం అనారోగ్యంతో ఇంటి వద్ద మృతి చెందారు. ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు, యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఘనంగా ఆమెకు నివాళులర్పించారు. శనివారం ఉదయం చంద్రగిరి చేరుకున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. చంద్రగిరి పట్టణంలో ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించిన డాక్టర్ విజయ మరణం ప్రజలకు తీరని లోలని హర్షిత్‌రెడ్డి వెల్లడించారు. కన్వీనర్ మస్తాన్, ఎంపీటీసీ బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, ఆర్ఎస్. మస్తాన్, రాజశేఖర్ పాల్గొన్నారు.